epaper.telanganavaradhi.com

# తెలంగాణ వారధి

శుక్రవారం,
17 అక్టోబర్ 2025

సమగ్ర తెలుగు దినపత్రిక

పేజీలు : 4




## తెలంగాణ వారధికి హార్దిక శుభాకాంక్షలు

■ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**నిజమైన జర్నలిజమే** లక్ష్యంగా ఈరోజు ప్రారంభమైన 'తెలంగాణ వారధి' తెలుగు దినపత్రికకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ మార్పులో మీడియా పాత్ర కీలకమని, సమాజం మార్పుకు తెలంగాణ వారధి కృషి చేస్తుందనే నమ్మకం తనకుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా తెలంగాణ వారధి పత్రిక నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సంపాదక వర్గానికి ఆమె అభినందనలు తెలిపారు.

## తెలంగాణ వారధి.. ప్రజావారధి కావాలి

■ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి



**'తెలంగాణ వారధి'** దినపత్రిక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా సారధి కావాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ వారధి డిజిటల్ దినపత్రిక ప్రారంభం కాగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకొస్తూ వాటి పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు.



## ఆల్ ది బెస్ట్..

■ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తెలంగాణ భావజాలానికి** ప్రతినిధిగా, ప్రజల ఆశయాలకు వేదికగా నిలిచే "తెలంగాణ వారధి" దినపత్రిక శుక్రవారం తన పయనాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తూ.. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు వారధిగా ఈ పత్రిక నిలవాలని, నిజాయితీతో కూడిన జర్నలిజం ద్వారా ప్రజల మన్ననలు పొందాలని, సమాజ అభివృద్ధికి అంకితభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పత్రిక సంపాదక వర్గానికి ఆయన ఆల్ ద బెస్ట్ చెప్పారు.

## హృదయ పూర్వక శుభాకాంక్షలు

■ వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**'తెలంగాణ వారధి'** దినపత్రిక ప్రారంభమైన సందర్భంగా దినపత్రికను ప్రశంసిస్తూ, విజయవంతమైన ప్రారంభానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిర్దిష్ట సమాచారాన్ని అందించడం ముఖ్య కర్తవ్యం అని గుర్తుచేసి, తెలంగాణ వారధి దినపత్రిక ఆ ప్రాంత ప్రజల కోసం ఒక విశ్వసనీయ వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. పత్రిక సిబ్బంది, ప్రాంతీయ రాజకీయ, సామాజిక వ్యక్తిత్వాలు హాజరై, పత్రిక విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



## రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటాలి

■ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క

■ వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ క్యాంప్ సందర్శన

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 16 (తెలంగాణ వారధి) :** రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోనిహరిత కాటేజ్ లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ శిక్షణలో భాగంగా గతతొమ్మిది రోజులుగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, తెలంగాణ టూరిజం తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నడుస్తున్న ఈ శిక్షణా శిబిరాన్ని మంత్రి సీతక్కసందర్శించారు. ఈ సందర్భంగా కాకతీయుల చరిత్ర గురించి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రం, విదేశాల నుండి వచ్చిన విద్యార్థులనుఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తన జీవితం లో ఏ విధంగా ఈ స్థితికి వచ్చాను. ఇక్కడున్న ప్రాంత ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడానికి వచ్చిన మీ అందరికీ అభినందనలు, మీరు ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశం మీరు ఇక్కడి నుంచి వెళ్ళాక మీ ప్రదేశాల్లో కాకతీయుల గురించి వివరించాలని అన్నారు. ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ వరుసగా ఇది నాలుగవసారి వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ రామప్పలో నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం వివిధ ప్రదేశాల నుండి వివిధ దేశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు కాకతీయుల కళా సంపద వారసత్వం వాటిని ఎలా కాపాడుకోవడం అనే అంశాల మీద వాటి ప్రాముఖ్యతను వివరించారు. అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ మంత్రి పర్యాటక రంగానికి మేడారంకి ఏవిధంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నారో, టూరిజం తెలంగాణలో ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో, ముఖ్యంగా యూత్ కి ప్రజలకు పర్యాటకం ఏ విధంగా దోహదపడుతుందనే అంశాల గురించి వివరించారు. శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి, ఎన్ఐటి నుండి వచ్చి జాగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వైఎల్ శ్రీనివాస్ క్యాంపున కు వచ్చి వాలంటీర్స్ కి ముఖ్యమైన సలహాలు సూచనలు టూరిజం కల్చర్ హెరిటేజ్ గురించి వివరించారు.





# తెలంగాణ సర్కారుకు సుప్రీం షాక్

- బీసీ రిజర్వేషన్లపై ఎస్ఎల్పీను కొట్టేసిన సుప్రీంకోర్టు
- పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లొచ్చని సూచన

**హైదరాబాద్, తెలంగాణ వారధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు అంశంపై సుప్రీం కోర్టులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. కాంగ్రెస్ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చని చెప్పింది. 50 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆదేశిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని కొట్టివేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో అమలుపై హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. స్టేను ఎత్తి వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్పీ వేసింది.



# లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూర్, అక్టోబర్ 16 (తెలంగాణ వారధి):** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ ఆధ్వర్యంలో చేపట్టే పలు సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య కోరారు. గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార ధాన్యాలను పండించేందుకు నిత్యం పంట పొలాలలో శ్రమించే రైతులకు టీ షర్ట్ లు, టవల్స్ ఇచ్చి సన్మానించారు. పిఆర్సి లయన్ తమ్మెర విశ్వేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా హమాలి కార్మికులకు టవల్స్ అందించి, చింతలపల్లి రోడ్డులో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినం సందర్భంగా కుమ్మరి కుంట్ల పాఠశాలలో విద్యార్థులు గ్రౌండ్ లో కూర్చోడానికి రెండు టార్పలిన్లను అందించి, వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సి లయన్ దామర సరేష్, క్లబ్ సెక్రటరీ లయన్ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ శంకర్, ఫాస్ట్ సెక్రటరీ రమేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

- ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి
- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం
- కర్నూలు సభలో ప్రధాని మోడీ

**హైదరాబాద్,అక్టోబర్16 ( తెలంగాణ వారధి ) :**

జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ` సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడిరచారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ





ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడిరచారు..

ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ`సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం `షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.



## ట్రాస్మా నూతన అధ్యక్షుడిగా

# వేముల రమేష్ ఎన్నిక

**తొర్రూర్, అక్టోబర్ 16 (తెలంగాణ వారధి) :** తొర్రూరు మండల ట్రాస్మా నూతన కమిటీని గురువారం మండల కేంద్రంలోని వికాస్ హై స్కూల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం జిల్లా ట్రాస్మా అధ్యక్షుడు జయప్రకాష్ అధ్యక్షతన, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా రత్న హై స్కూల్ కరస్పాండెంట్ వేముల రమేష్‌ను మండల అధ్యక్షుడిగా, పారమౌంట్ స్కూల్ కరస్పాండెంట్ రుద్రోజు రవిశంకర్‌ను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్, అభ్యాస్ హై స్కూల్ కరస్పాండెంట్ కె. నరేష్ రెడ్డి, నలంద స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

---

## కూచిపూడిలో నివేదితకు

# జాతీయ ప్రథమ స్థానం

### కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థి

**తొర్రూరు అక్టోబర్ 16(తెలంగాణ వారధి) :** జాన్సన్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న రవీంద్ర భారతి వేదికగా జరిగిన జాతీయస్థాయి కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల 7వ తరగతి విద్యార్థిని బానోత్ నివేదిత ప్రథమ స్థానం సాధించింది. ఈ విజయంతో పాఠశాల ఆవరణం ఆనందంలో మునిగిపోయింది. విజయాన్ని గుర్తించి గురువారం పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వర రావుతో కలిసి కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి విద్యార్థినిని శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "నివేదిత జాతీయస్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు గౌరవాన్ని తెచ్చింది. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోటీలకు ఆమెను ప్రోత్సహిస్తాము" అన్నారు.విజేత నివేదిత తన బహుమతిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా స్వీకరించడం ఆనందంగా ఉందని తెలిపింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# ఘనంగా ఆర్యవైశ్య మహిళల భక్తి ప్రబంధం

### ఆర్యవైశ్య మాత ఆశీస్సులో ప్రతి గృహం సంతోషాల నిలయం

**పాలకుర్తి, అక్టోబర్ 16 (తెలంగాణ వారధి ) :**

"అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే " అంటూ భక్తి భరిత వాతావరణంలో గూడూరులోని ఆర్యవైశ్య భవనం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఆర్యవైశ్య కులదైవం శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారికి పాలకుర్తి, గూడూరు ప్రాంతాల ఆర్యవైశ్య మహిళలు సమిష్టిగా ధూప, దీప, నైవేద్యాలతో పాటు వడిబియ్యం సమర్పణ కార్యక్రమంను నిర్వహించారు. భక్తులు "జై వాసవి మాత - జై జై వాసవి మాత!" అంటూ నినాదాలు చేస్తూ, కాలినడకన అమ్మవారి సన్నిధికి చేరి తమ భక్తి భావాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా లోకకళ్యాణం కోసం, అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యం, సుఖశాంతులు అందరికీ కలగాలని భక్తులు ప్రార్థించారు. అదేవిధంగా, గూడూరు పాలకుర్తి రోడ్డులోని లక్ష్మీ గణపతి సరస్వతి ఆలయంలో, బ్రహ్మచారి అయ్యగారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు ధూప దీప నైవేద్యాలతో అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పట్టూరి శ్రీనివాస్ - జ్యోతి దంపతులు మాట్లాడుతూ.. "అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సమాజంపై కురవాలి, ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యం నిండాలి" అని ఆకాంక్షించారు.

---



## బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్ ఇవ్వాలి

- న్యాయమైన పోరాటానికి సిపిఐ (ఎంఎల్) మద్దతు
- రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా

**పాలకుర్తి, అక్టోబర్ 16 ( తెలంగాణ వారధి ) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా డిమాండ్ చేశారు. గురువారం పాలకుర్తిలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమేష్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపకపోవడం ద్రోహమైన చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం బిల్లులను ఆమోదించకపోవడం వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. 42 శాతం పై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్రంలో రిజర్వేషన్ అమలుకై ఉద్యమాలు వస్తున్నాయని, వాటికి సంపూర్ణ మద్దతు తమ పార్టీ తెలియజేస్తుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ పై పాల్గవర్గ పార్టీలకు చిత్తశుద్ధి లేదని తీవ్రంగా విమర్శించారు. బిసి రిజర్వేషన్లు 42 శాతం అమలుపై రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, పార్లమెంట్లో చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు అనంతోజు రజిత, జీడి సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కలింగరాజు, నాయకులు తూర్పాటి సారయ్య, గాదేపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే

# సంపూర్ణ ఆరోగ్యం

- మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సబిత

**తొర్రూర్, అక్టోబర్ 16 (తెలంగాణ వారధి) :** పోషకాహారం తీసుకోవడం వల్లే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సబిత తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని వెలికట్ట గ్రామపంచాయతీ ఆవరణలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు శ్రీమంతాలు చేపట్టారు. పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీఓ వై.పూర్ణచందర్, సిడిపిఓ కె.కమలాదేవితో కలిసి డీడబ్ల్యూవో సబిత మాట్లాడుతూ... తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా, పల్లి పట్టి, నువ్వుల లడ్డు, జొన్నలడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు, వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి, పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు, మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ చూపించేందుకు ప్రభుత్వం పోషణ మాసాన్ని ప్రారంభించిందని తెలిపారు. సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణుల్లో రక్త హీనత, బలహీనంగా ఉండడం వల్ల పుట్టబోయే బిడ్డలు అనారోగ్యంగా ఉంటున్నారన్నారు. మరో వైపు పాలిచ్చే తల్లులు పోషకాలు తీసుకోకపోవడంతో చిన్నారులు అనేక వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.ఈ సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం పోషణ మాసం పేరిట అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓలు జి. విజయలక్ష్మి,బి.సంకీర్తన,వెలికట్ట పల్లె దావఖాన వైద్యురాలు డాక్టర్ ఫాతిమా ఫరా, సూపర్వైజర్లు మల్లీశ్వరి, శ్రీదేవి, గౌసియా, సునీత, శోభ, నాగమణి, బిసి నడిగడ్డ అశోక్, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.






# క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం

## ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హనుమకొండ, అక్టోబర్ 16 (తెలంగాణ వారధి):**

హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో గురువారం ప్రారంభమైన 5వ నేషనల్ ఓపెన్ అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఖేలో ఇండియా-2026 క్రీడలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. 2036లో భారత్‌లో జరగనున్న ఒలింపిక్స్ క్రీడల్లో కొన్ని గేమ్స్ తెలంగాణలో నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని క్రీడాకారులకు అనువుగా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయని, క్రీడా స్ఫూర్తితో ప్రతి క్రీడాకారుడు పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 945 మంది మహిళా అథ్లెట్స్ పాల్గొంటుండగా, వారిలో 20 మంది తెలంగాణకు చెందినవారని ఎంపీ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ చైర్మన్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మేయర్ గుండు సుధారాణి, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, క్రీడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చేతులెత్తేస్తే మన పని అయిపోయినట్లే!

- విరాట్ కోహ్లీ సంచలన ట్వీట్..

భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్టోబర్ 16న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టిన కొద్దిసేపటికే తన ఎక్స్ అకౌంట్‌లో ఒక సీక్రెట్ మెసేజ్ పోస్ట్ చేశారు. సాధారణంగా వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి ఇష్టపడని కోహ్లీ చేసిన ఈ పోస్ట్ ఆయన వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలకు దారి తీసింది. 2027 ప్రపంచకప్‌లో ఆడతారా లేదా అనే ప్రశ్నలు ఎదురవుతున్న నేపథ్యంలో కోహ్లీ “నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే, నువ్వు నిజంగా ఓడిపోతావు” అంటూ పోస్ట్ చేశారు.కోహ్లీ చేసిన ఈ ట్వీట్ వెంటనే వైరల్‌గా మారింది. ఈ మాటల వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇది తనపై విమర్శలు చేసేవారికి, రిటైర్మెంట్ గురించి మాట్లాడేవారికి కోహ్లీ ఇచ్చిన సమాధానమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు.




# ముగ్గురు పిల్లలున్నా పోటీకి ఒకే..

**హైదరాబాద్, అక్టోబర్ 16 (తెలంగాణ వారధి) :** ఇక నుంచి ముగ్గురు పిల్లలున్నా వ్యక్తులు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులే. గురువారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే.. పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించి చట్టాన్ని మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో లోకల్ బాడీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లలున్న వారు కూడా పోటీకి అర్హులు కానున్నారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఇన్నాళ్లు ముగ్గురు పిల్లలున్న వారు పోటీకి తాము కూడా సై అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ నిబంధనను ఏపీ ప్రభుత్వం ఇప్పటికే తొలగించిన విషయం తెలిసిందే.

